# సీఎంకేసీఆర్ బహిరంగ సభ విశేషాలు

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మూడో జైత్ర యాత్ర హుస్నాబాద్ నుంచి ఆదివారం ప్రారంభమైంది. సెంటిమెంట్‌గా భావిస్తున్న హుస్నాబాద్‌లోని కరీంనగర్ రోడ్డులో అసెంబ్లీ ఎన్నికల శంఖారావం ప్రారంభించారు. బహిరంగ సభకు మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాజ్యసభ సభ్యుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.కేశవరావు, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, సిద్దిపేట జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితోపాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బహిరంగసభ విశేషాలు...**

- 2:30 నిమిషాల నుంచి బీఆర్‌ఎస్ బహిరంగ సభా స్థలికి ప్రజలు చేరుకోవడం మొదలు పెట్టారు.
- 3:00 గంటల వరకే బహిరంగ సభాస్థలిలో సగం కంటే ఎక్కువగా జనంతో నిండిపోయింది.
- 3:53 నిమిషాలకు సీఎంకేసీ ఆర్‌సభాస్థలికి వస్తున్నారంటూ ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ ప్రకటించారు.
- 4:00 నిమిషాలకు కళాకారుడు ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో కళాకారుల పాటలు ప్రారంభం.
- 4:00 గంటల వరకు బీఆర్‌ఎస్ బహిరంగ సభా స్థలం నిండి రహదారులపై సీఎం రాకకోసం ప్రజల ఎదురుచూపు.
- 4:35 నిమిషాలకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్ బహిరంగ సభా స్థలిలోని హెలిప్యాడ్‌కు చేరుకుంది.
- 4:42 నిమిషాలకు ప్రత్యేక వాహనంలో హెలిప్యాడ్ నుంచి సీఎం కేసీఆర్ సభాస్థలికి బయలుదేరారు.
- 4:44 నిమిషాలకు బహిరంగ సభ వేదికపై నుంచి ప్రజలకు అభివాదం తెలిపిన సీఎం కేసీఆర్
- 4:44 నిమిషాల నుంచి 4:51 నిమిషాల వరకు బహిరంగ సభ వేదికపై నుంచి



హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ప్రసంగం
- 4:51 నిమిషాల నుంచి 4:53 నిమిషాల వరకు బహిరంగ సభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రసంగం
- 4:54 నిమిషాలకు బహిరంగ సభలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రసంగం దాదాపు ఐదు నిమిషాలపాటు సాగింది.
- 5:00 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభం
- 5:21 నిమిషాలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ముగించి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు బీఫామ్ అందజేశారు.
- 5:24 నిమిషాలకు బహిరంగ సభ వేదిక నుంచి ప్రత్యేక వాహనంలో హెలిప్యాడ్‌కు బయలుదేరారు.
- 5:31నిమిషాలకు సీఎం కేసీఆర్ ప్రయాణించే హెలికాప్టర్ హైదరాబాద్‌కు బయలుదేరింది.

# సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



తూప్రాన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్, అక్టోబర్ 15 : గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. తూప్రాన్‌లో బూత్ కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలోనే పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో తూప్రాన్ అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సతీశ్ చారి, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆత్మ వైస్ చైర్మన్ పసుల నారాయణ, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో బీజేపీ,కాంగ్రెస్ నేతల చేరిక



మునిపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు

మునిపల్లి, అక్టోబర్15 : రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ పాలన వైపే చూస్తున్నట్లు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తెలిపారు. 2023ఎన్నికల్లో భాగంగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోను చూస్తే రాష్ట్రంలోని ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో మునిపల్లి మండలంలోని హైద్లాపూర్ గ్రామానికి చెందిన 40 మంది బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు,కార్యకర్తలకు బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం కాయమన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే అబద్ధపు హామీలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. అందోల్ నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ప్రజలు బీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిపారు. మునిపల్లి మండల బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు విఠల్, తదితరులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ ఎంపీటీసీ చేరిక



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

నిజాంపేట, అక్టోబర్15 : దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అమలు అవుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్(కె) గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతినిధి ఎంపీటీసీ భాగ్యలక్ష్మీసిద్ధిరాములు ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, దయాకర్, నందు, సిద్ధిరాములు, రమేశ్ ఉన్నారు.

# నేటి నుంచి ప్రజావాణి రద్దు

- ఎన్నికల అనంతరం మళ్లీ ప్రారంభం
- మెదక్ కలెక్టర్ రాజర్షి షా

మెదక్ అర్బన్, అక్టోబర్15 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని మెదక్ కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం, అధికారులు నోడల్ అధికారులుగా, వివిధ రకాల ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని,సాధారణ ఎన్నికలు 2023 ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడిన సీనియర్ నేత..



బీఆర్‌ఎస్ కండువా వేసి ఆహ్వానిస్తున్న తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 15 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చాకలి నర్సింహ్మతోపాటు పలువురు కార్యకర్తలు ఆదివారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు నచ్చి మున్సిపల్ పరిధిలో అనేక మంది ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాసెట్టి కృష్ణ, కల్వాల ఉపేందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, బీఆర్‌ఎస్ నాయకుడు కొల్లూరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ మేనిఫెస్టో చారిత్రాత్మకం

- జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయం ఖాయం
- సమావేశంలో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం. శివకుమార్




సమావేశంలో మాట్లాడుతున్న తన్వీర్, శివకుమార్

జహీరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మాల్కాపూరం శివకుమార్ అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ రైతు కావడంతో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రెండు పంటల సాగుకు రైతు బంధు డబ్బులు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటును సరఫరా చేశారన్నారు. కాళేశ్వరం నీటితో జహీరాబాద్ నియోజకవర్గంలో 1.40 లక్షల ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తారన్నారు. సంగమేశ్వర ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం రూ. వేల కోట్లు మంజూరు చేశారన్నారు. సోమవారం ఉదయం 7.30 గంటలకు న్యాల్‌కల్ మండలంలోని సిద్దివినాయక దేవాలయంలో పూజలు చేసి బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తుందన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకొన్నారు.

**బీజేపీ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం**

జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్‌కు చెందిన వ్యక్తికి టికెట్ కేటాయించారు. బీజేపీ పార్టీలో ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు.. గతంలో బీజేపీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ముస్లింల పట్ల ఎలా మాట్లాడారో సోషల్ మీడియాల్లో ప్రచారమైంది. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ స్థానికేతరులకు టికెట్ ఇవ్వడంతో స్థానిక కాంగ్రెస్ నేతలకు అన్యాయం చేసిందన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ మోహినొద్దీన్, తట్టు నారాయణ, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, బీఆర్‌ఎస్ నాయకులు రాములునేత, మోతీరాం, జాహంగీర్, సత్యనారాయణ ఉన్నారు.

# నర్సాపూర్‌లో శ్రీముఖి సందడి



సినీ నటి, ప్రముఖ యాంకర్ శ్రీముఖి నర్సాపూర్ పట్టణంలో ఆదివారం సందడి చేసింది. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్‌బే మొబైల్ షోరూంను ఆమె ప్రారంభించారు. వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు, డైరెక్టర్ స్ట్రాటజీ అండ్ ప్లానింగ్ సుహన్ నల్లచెరు,సెల్‌బే మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

-నర్సాపూర్,అక్టోబర్15